24-05-2025
శనివారం
మల్కాజిగిరి

jayabherinews


JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 236 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి



## ఎర్రవల్లి లోని ఫాంహౌస్‌లో కేసీఆర్.. హరీశ్

- ఎర్రవల్లిలో కేసీఆర్ తో భేటీ అయిన మాజీ మంత్రి హరీశ్ రావు
- కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యత
- 15 రోజుల్లో విచారణకు రావాలని కమిషన్ ఆదేశం

జయభేరి, గజ్వేల్ :
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశమయ్యారు. హరీశ్ రావు ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి ఆయనతో భేటీ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నుంచి నోటీసులు అందిన నేపథ్యంలో వీరిద్దరి మధ్య జరిగిన ఈ సమావేశానికి రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి ...మిగతాది 2 లో



## జ్యోతి మల్హోత్రా.. సిరాజ్... డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయి

జయభేరి, హైదరాబాద్, మే 23:
ఉగ్రవాదులకు సహకరించారు.. ఉగ్రవాద అనుబంధ సంస్థలతో కార్యకలాపాలు నెరిపారు.. మనదేశంలో సున్నితమైన ప్రాంతాల సమాచారాన్ని చేరవేర్చారు అనే అభియోగాలతో కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రముఖ యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా, ఏపీలోని విజయనగరానికి చెందిన సిరాజ్ పై దృష్టి సారించాయి. దీంతో వారిద్దరి అసలు పన్నాగం బయటపడింది. వీరిద్దరూ కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారుల విచారణలో ఉన్నారు. అధికారుల విచారణలో వీరికి సంబంధించిన కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. ముఖ్యంగా వీరి బ్యాంకు ఖాతాలలో భారీగా నగదు ఉండడం అధికారులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సాధారణంగా ఇలాంటి వ్యవహారాలకు పాల్పడేవారు బినామీ ఖాతాలతో ఆర్థిక వ్యవహారాలు కొనసాగిస్తారు. కానీ జ్యోతి మల్హోత్రా, సిరాజ్ తమ పేరుతోనే బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తుండడం విశేషం. పైగా బ్యాంకు ఖాతాలలో భారీగా నగదు ఉండడం అధికారులను సైతం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. జ్యోతి మల్హోత్రా పాకిస్తాన్ ఐఎస్ఐ లో ...మిగతాది 2 లో

## హార్వర్డ్ యూనివర్సిటీకి అమెరికా అధ్యక్షుడు మరో షాక్

- 2025-26 విద్యా సంవత్సరం నుంచి వర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై నిషేధం



జయభేరి, వాషింగ్టన్ మే 23 :
ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో షాకిచ్చారు. ఇప్పటికే యూనివర్సిటీకి ఫెడరల్ నిధుల్లో కోత పెట్టిన ట్రంప్.. తాజాగా మరో నిర్ణయం తీసుకున్నారు. 2025, 26 విద్యా సంవత్సరం నుంచి వర్సిటీలో విదేశీ విద్యార్థుల ప్రవేశాలపై నిషేధం విధించింది. ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్ యూనివర్సిటీకి లేఖ రాశారు. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. ...మిగతాది 2 లో



# ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తా..

- రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకుంటాం
- ఆడబిడ్డలకు మాట ఇస్తున్నా.. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- ప్రతిపక్ష నాయకుడికి నేను విజ్ఞప్తి చేస్తున్నా.. శాసనసభకు రండి

**రైతులకు రుణమాఫీ.. మహిళలకు ఉచిత బస్సు ఇచ్చామని.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం చేస్తానని రేవంత్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి కోసం ప్రధాని మోదీని ఎన్ని సార్లయినా కలుస్తానని సంచలన ప్రకటన చేశారు.**

జహీరాబాద్ :
'మెదక్ ప్రాంతానికి ఇందిరమ్మకు ఉన్న అనుబంధం విడదీయలేనిది. మెదక్ పేరు గుర్తొస్తేనే ఇందిరమ్మను తలచుకుంటాం. తన చివరి శ్వాస వరకు మెదక్ ఎంపీగా కొనసాగిన నాయకురాలు ఇందిరమ్మ' అని రేవంత్ రెడ్డి తెలిపారు. 'మేం అధికారంలోకి వచ్చాక నిమ్జ్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం పెంచాం. భూసేకరణను వేగవంతం చేశాం. త్వరలో హ్యుందాయ్ కార్ల తయారీ కంపెనీ ఇక్కడ పనులు మొదలుపెడతారని చెప్పడానికి సంతోషిస్తున్నా' అని వెల్లడించారు. జహీరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. 'నిమ్జ్ భూ నిర్వాసితులైన 5612 కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఈ వేదికగా ప్రకటిస్తున్నా. ఆ కుటుంబాలకు భోజనాలు పెట్టి ఇండ్ల పట్టాలు ఇచ్చే బాధ్యత జగ్గారెడ్డికి అప్పగిస్తున్నాం. ఆ కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశిస్తున్నా' అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.
ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. అభివృద్ధిలో అందరినీ కలుపుకుని ముందుకు వెళతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి సురేశ్ షెట్కర్, సంజీవరెడ్డి రెండు కళ్లలాంటివారు. నారాయణఖేడ్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధిని ...మిగతాది 2 లో



# విద్యార్థులకు శుభవార్త

## రూ.15 వేలు జమపై కీలక అప్‌డేట్!

జయభేరి, అమరావతి, మే 23:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థులకు కూటమి సర్కార్ శుభవార్త చెప్పింది. తల్లికి వందనం పథకం కింద కుటుంబం చదువుకుంటున్న పిల్లలందరికీ ఒక్కొక్కరికి రూ.15,000 చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని కూటమి సర్కార్ ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ విద్యా సంవత్సరం కూడా ముగిసింది. ఇంకా తల్లికి వందనం పథకం కింద డబ్బు జమ చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. దీనిపై తాజాగా ప్రభుత్వం నుంచి కీలక అప్డేట్ వచ్చింది. స్కూళ్లు తెరిచేలోగా తల్లుల అకౌంట్‌లోకి రూ.15 వేలు జమ చేయనున్నట్లు కూటమి సర్కార్ తెలిపింది. సంక్షేమ పథకాల వార్షిక క్యాలెండర్ విడుదల చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ...మిగతాది 2 లో

## కేసీఆర్ దేవుడు కానీ ఆయన చుట్టూ దెయ్యాలున్నాయి



2 లో

కవిత విమానాశ్రయంలోకి వచ్చే ముందు కూడా అనేక ఊహాగానాలకు ఊతమిచ్చేలా కనిపించాయి అక్కడి దృశ్యాలు. అమెరికా నుంచి వచ్చిన కవితకు స్వాగతం పలకడానికి వచ్చిన వారు టీమ్ కవితక్క అనే పోస్టర్లు ప్రదర్శించారు. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తోన్న కవితక్కకు స్వాగతం అని బ్యానర్లు ప్రదర్శించారు. కవిత సీఎం అంటూ నినాదాలు చేశారు ఆమె అభిమానులు. కానీ ఎక్కడా బీఆర్ఎస్ జెండా కానీ, బీఆర్ఎస్ ఇతర నాయకుల ఫోటోలు కానీ లేవు. కానీ, ఆవిడ స్పీచ్ అక్కడి వాతావరణానికి భిన్నంగా సాగింది. సాధారణంగా ఇలాంటి లేఖలు వచ్చినప్పుడు దానిపై ఖండనలు ఇస్తారు. కానీ అటు కవిత, ఆవిడ కార్యాలయం, ఇటు బీఆర్ఎస్ పార్టీ దాదాపు 24 గంటలు మౌనంగా ఉండిపోయాయి. కేవలం బీజేపీ, కాంగ్రెస్‌లే మాట్లాడాయి. మొత్తంగా కవిత ప్రకటనతో తాత్కాలికంగా లేఖ వ్యవహారం సద్దుమణిగినా, కేసీఆర్ దేవుడే.. కానీ ఆయన చుట్టూరా దెయ్యాలున్నారంటూ మరో మాట పేల్చారు కవిత.

## ఒకే రోజు ఇన్ని పాజిటివ్ కేసులా..?



2 లో

ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించారు. అనవసరంగా బయటకు వెళ్లకూడదని, మాస్క్ ధరించడం, భౌతికదూరం పాటించడం కీలకమని హెచ్చరించారు. కరోనా మళ్లీ వ్యాపించకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. అటు ఏపీలో రెండు కరోనా కేసులు నమోదైనట్టుగా సమాచారం.

మొదటిపేజీ తరువాయి

## మోదీని ఎన్నిసార్లయినా కలుస్తా..

ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని చెప్పారు. 'రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. రైతు రుణమాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేశాం. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచాం. భూమిలేని పేదలకూ భరోసా అందిస్తున్నాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. స్వయం సహాయక సంఘాల మహిళలకు బస్సులను అందించి వారిని ప్రోత్సహిస్తున్నాం. ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టాలనే కార్యాచరణతో ముందుకెళ్తున్నాం' అని రేవంత్ రెడ్డి వివరించారు. 'ఆడబిడ్డలకు మాట ఇస్తున్నా.. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహాయం తీసుకుంటాం. రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం ప్రధాని మోదీని ఎన్నిసార్లయినా కలుస్తాం' అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. అభివృద్ధి కోసం అందరినీ కలుపుకుని ముందుకెళ్తామని తెలిపారు. 'ప్రతిపక్ష నాయకుడికి నేను విజ్ఞప్తి చేస్తున్నా.. శాసనసభకు రండి ప్రజా సమస్యలపై చర్చించండి. మేం ఏదైనా తప్పులు చేస్తే సూచనలు ఇవ్వండి సరిదిద్దుకుంటాం. అధికారంలో ఉంటేనే అసెంబ్లీకి వస్తామని మీరు అనుకుంటే.. ప్రజలు గుణపాఠం చెబుతారు' అని రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం ఇచ్చే వరకు తాను నిద్రపోయేది లేదని పేర్కొన్నారు.

## ఒకే రోజు ఇన్ని పాజిటివ్ కేసులా..?

దేశ రాజధాని ఢిల్లీలో కరోనా వైరస్ మహమ్మారి మరోసారి విజృంభిస్తోంది. ఢిల్లీలో ఒకే రోజులో 23 కొవిడ్ పాజిటివ్ కేసులు నమోదుకావటం కలకలం రేపుతోంది. దీంతో ఢిల్లీ వైద్య ఆరోగ్యశాఖ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 257 కోవిడ్ యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అయితే కరోనా కేసుల పట్ల ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఢిల్లీలో వైరస్ వ్యాప్తి వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా మాస్క్ ధరించాలని సూచిస్తున్నారు. జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు, ఒళ్లునొప్పులు ఉంటే తక్షణమే టెస్టులు చేయించుకోవాలని.. పాజిటివ్ నిర్ధారణ అయితే వెంటనే హోమ్ క్వారంటైన్ కావాలని ఆదేశించారు. ఇదిలా ఉంటే, కర్నాటక రాష్ట్రం బెంగళూరులో 9నెలల చిన్నారికి కరోనా పాజటివ్‌గా నిర్ధారణ అయింది. ఇటు తెలంగాణలోనూ వైరస్ వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్‌లోనూ కరోనా పాజిటివ్ కేసులు నమోదైనట్టుగా తెలిసింది. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని ఒక డాక్టర్ కి కరోనా పాజిటివ్‌గా తేలింది. దీంతో ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. స్థానికులంతా జాగ్రత్తగా ఉండాలని, అనవసరంగా బయటకు వెళ్లకూడదని సూచించారు. మాస్క్ ధరించడం, భౌతికదూరం పాటించడం కీలకమని హెచ్చరించారు. కరోనా మళ్లీ వ్యాపించకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. అటు ఏపీలో రెండు కరోనా కేసులు నమోదైనట్టుగా సమాచారం.

## డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయి

పనిచేసే వ్యక్తితో కొనసాగించిన వాట్సాప్ చాట్ బయటికి వచ్చింది. తనని పెళ్లి చేసుకోవాలని జ్యోతి అతని కోరినట్టు ఆ చాట్ లో ఉంది. అంతేకాదు తనకు ఇస్లామాబాద్ అంటే చాలా ఇష్టమని.. ఇస్లామాబాద్ నగరాన్ని విడిచిపెట్టి రావడం తనకు ఇష్టం లేదని ఆ చాట్ లో జ్యోతి కోరడం విశేషం. మరోవైపు ఐసిస్ అనే ఉగ్రవాద సంస్థ కోసం పని చేస్తున్న సిరాజ్ వ్యవహారం కూడా కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులకు తెలియడంతో విజయనగరంలో కలకలం నెలకొంది. ఇక సిరాజ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు అతడిని విచారిస్తున్నారు. అతడి బ్యాంక్ ఖాతాలో భారీగా నగదు ఉండడంతో అధికారులు సైతం ఆశ్చర్యానికి గురవుతున్నారు. స్థానికంగా ఉన్న డిసిసిబి లో అతడికి ఖాతా ఉంది. అందులో దాదాపు 50 లక్షల వరకు నగదు ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నగదును విత్ డ్రా చేయడానికి సిరాజ్ తల్లిదండ్రులు ప్రయత్నించగా.. బ్యాంకు అధికారులు కుదరదని చెప్పారు. సిరాజ్, జ్యోతి కి దుబాయ్ నుంచి గుర్తు తెలియని వ్యక్తులు ఖాతాలలో నగదువేశారు అని తెలుస్తోంది. అయితే దుబాయిలో వీరికి నగదు వేసిన వ్యక్తులు ఎవరు? విడతలవారీగా లక్షలకు లక్షలు నగదు ఎందుకు వేశారు? ఆ నగదుతో వీరు మనదేశంలో ఎలాంటి కుట్రలకు శ్రీకారం చుట్టారు? అనే కోణంలో కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణ చేపడుతున్నారు. ఇప్పటికే జ్యోతి గురించి.. సిరాజ్ గురించి అధికారులు కీలక విషయాలు రాబట్టారు. లోతుగా దర్యాప్తు చేస్తే ఇంకా కీలక సమాచారం బయటకు వస్తుందని తెలుస్తోంది. అయితే ఇప్పటికే దర్యాప్తు సంస్థల అధికారులు వీరికి సంబంధించిన బ్యాంకు ఖాతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.

## ఫాంహౌస్‌లో కేసీఆర్.. హరీశ్

పలు అంశాలపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావు, ప్రస్తుతం బీజేపీ ఎంపీగా ఉన్న అప్పటి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులు పంపింది. నోటీసులు అందుకున్న 15 రోజుల్లోగా కమిషన్ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని అందులో స్పష్టం చేశారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నాణ్యత, నిర్మాణంలో లోపాలు తదితర అంశాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ లోతుగా విచారణ జరుపుతోంది. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగింది. ఆ ప్రభుత్వంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రి గా కీలక బాధ్యతలు నిర్వర్తించగా, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా వ్యవహరించారు ఈ క్రమంలోనే వీరికి కమిషన్ నోటీసులు జారీ చేసింది.

## విద్యార్థులకు శుభవార్త

అందులో ఏ నెలలో ఏ పథకం అమలు చేస్తామనే వివరాలు ప్రజలకు తెలియజేయాలని అన్నారు. తల్లికి వందనం పథకం కింద స్కూళ్లు తెరిచేలోగా విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి రూ.15 వేలు జమ చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒకే విడతలో ఈ నిధులు జమ చేస్తామని తెలిపారు. కాగా తల్లికి వందనం పథకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారి కార్యక్రమాల్లో ఒకటి. ఇది సూపర్ సిక్స్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్నారు. ఈ పథకం తల్లుల్ని ఆర్థికంగా ప్రోత్సహించి, వారి పిల్లలకు విద్యను అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం కూడా తీసుకుంది.

## అమెరికా అధ్యక్షుడు మరో షాక్

దీంతో ఇకపై హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో కొత్తగా విదేశీ విద్యార్థులకు ప్రవేశాలు నిలిచిపోనున్నారు. ఇప్పటికే వర్సిటీలో చదవుతున్న విదేశీ విద్యార్థులు మరొక విశ్వవిద్యాలయానికి బదిలీ కావడమో లేదా దేశం విడిచి వెళ్లడం చేయాల్సి ఉంటుంది. ఈ రెండింటిలో ఏది చేయకపోయినా చట్టపరమైన చర్యలు ఉంటాయని నోయెమ్ హెచ్చరించారు. దీంతోపాటు విదేశీ విద్యార్థులు వీసాలు, అమెరికాలో చదువుకోవడానికి ప్రవేశం పొందే వ్యవస్థ అయిన యూనివర్సిటీ స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ (SEVIS) సర్టిఫికేషన్ కూడా రద్దు చేసినట్లు వెల్లడించారు. ట్రంప్ సర్కార్ తీసుకున్న తాజా నిర్ణయంతో భారతీయ విద్యార్థులను తీవ్రంగా ప్రభావితం చేయనుంది. కాగా, హార్వర్డ్‌లో హింసను, యూదు వ్యతిరేకతను ప్రోత్సహించడం, చైనా కమ్యూనిస్టు పార్టీతో కలిసి పనిచేయడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని క్రిస్టి నోయెమ్ అన్నారు. విదేశీ విద్యార్థులను నమోదు చేసుకోవడం ఓ హక్కు కాదని, అది ఓ అర్హత మాత్రమేనని పేర్కొన్నారు. వర్సిటీలు విదేశీ విద్యార్థులను చేర్చుకోవడం, వారు చెల్లించే అధిక ఫీజులతో ప్రయోజనం పొంది బిలియన్ డాలర్ల మేర నిధులు సమకూర్చుకుంటున్నాయని ఎక్స్ వేదికగా చెప్పారు. అయితే ట్రంప్ సర్కారు నిర్ణయాన్ని హార్వర్డ్ విశ్వవిద్యాలయం తీవ్రంగా ఖండించింది. ఇది చట్టవిరుద్ధమైన చర్యగా పేర్కొంది. ఇది యూనివర్సిటీకి, అమెరికాకు తీవ్రమైన హాని కలిగించే అంశమని వెల్లడించింది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి గెలుపొందినప్పటి నుంచి హార్వర్డ్ యూనివర్సిటీపై వేధింపులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా అడ్మిషన్ విధానాలు, ఆడిట్, కొన్ని స్టూడెంట్ క్లబ్‌ల గుర్తింపు రద్దు వంటి సంస్కరణలు చేపట్టాలని ట్రంప్ సర్కార్ కోరింది. దీనికి వర్సిటీ స్పందించకపోగా ప్రభుత్వానికి లొంగేది లేదని స్పష్టం చేసింది.

# వివాదంగా మారిన ఎంపిల పేర్ల ప్రకటన

**పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ కు ప్రపంచ దేశాల నుంచి గట్టి మద్దతు లభించింది. చైనా, టర్కీ వంటి కొన్ని దేశాలు పాకిస్థాన్ కు మద్దతు పలికినా, మెజారిటీ దేశాలు మన దేశానికి సంపూర్ణ మద్దతునిచ్చాయి. మద్దతు ఇవ్వడమే కాదు పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని ఉగ్ర స్థావరాలపై జరిపిన దాడులను సమర్థించాయి.**




ఈ నేపథ్యంలో ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నపాకిస్థాన్ ఉగ్ర రూపాన్ని ప్రపంచం ముందు ఉంచేందుకు.. తద్వారా అంతర్జాతీయంగా పాకిస్థాన్ ను ఏకాకిని చేసేందుకు,ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం దౌత్య వ్యూహాన్ని సిద్ధం చేసింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల అమానుష ఉగ్ర దాడుల చరిత్రను, ఉగ్ర కుట్రల్ని ప్రపంచ దేశాలకు విశదీకరించేందుకు.. మరీ ముఖ్యంగా 26 మంది అమాయక పర్యాటకులను, అత్యంత కిరాతకంగా హతమార్చిన సంఘటన నేపథ్యంగా మన దేశం చేపటిన ఆపరేషన్ సిందూర్ పూర్వపరాలను వివరించేందుకు పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందాలను వివిధ దేశాలకు పంపాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది.ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, భారత్‌లో ఉగ్రమూకల చర్యలకు ఊతంగా వున్న పాకిస్థాన్ ధోరణిని ప్రపంచ దేశాలకు వివరించాల ని మోదీ ప్రభుత్వం తలపెట్టింది. అఖిలపక్ష ఎంపీలతో ఏర్పాటు చేసిన ఏంపీల బృందాలు వివిధ దేశాల్లో పర్యటించనున్నాయి. బుధవారం ఇం దులో రెండు బృందాల పర్యటన మొదలైంది. పహల్గాంలో ఉగ్రవాదులు అమాయకులైన టూరిస్టులు 26 మందిని పొట్టనపెట్టుకోవడం,దానికి ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్'తో భారత సైన్యం పాకిస్థాన్‌లో ఎంపిక చేసుకున్న ఉగ్రవాదుల శిబిరాలను ధ్వంసం చేయడం జరిగింది. పాకిస్థాన్‌తో గతంలో జరిగిన సింధూ జలాల ఒప్పందం రద్దు మొదలు వాణిజ్యం, ఇతర అంశాలపై భారత్ అన్ని విధాలుగా ఆ దేశంతో సంబంధాలను తెగదెంపులు చేసుకున్నది.

'ఆపరేషన్ సిందూర్' మింగుడు పడని పాకిస్థాన్

**'ఆపరేషన్ సిందూర్' అనంతరం రెండు దేశాల మధ్య కాల్పుల విరమణకు అమెరికా మధ్యవర్తిత్వం నెరపిందా? అందుకు అవును అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు చేసిన ప్రకటనను భారత ప్రభుత్వం పూర్వపక్షం చేస్తున్నా, కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో స్పష్టమైన ప్రకటనను అశిస్తున్నది. పార్టీ ఎంపీ శశిథరూర్‌ను ఎంపీల బృందంలో కేంద్ర ప్రభుత్వం చేర్చుకోవడం.. తమ అభిమతాన్ని కాదని రాజకీయం చేయడమేనని అ పార్టీ బీజేపీపై గుర్రుగా వుంది.**

ఏకంగా భారత సరిహద్దుల రాష్ట్రాల్లోని మిలిటరీ స్థావరాలను, నివాస ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని క్షిపణులు, డ్రోన్లతో దాడులకు తెగబడింది.తమ దగ్గరున్న అణ్వాయుధాలతోనూ భారత్‌పై దాడి చేస్తామని కూడా పాకిస్థాన్‌లోని కొందరు రాజకీయ నాయకులు ప్రగల్భాలు పలికా రు. ఉగ్రవాదులకు తావుగా వున్న పాకిస్థాన్, కశ్మీర్ సమస్యను బూచిగా చూపి ఉగ్రసంస్థలను భారత్ భూభాగంలోకి ప్రయోగించడం కొత్తేమి కా దు. కాని దృఢ సంకల్పంతో భారత్, పాకిస్థాన్‌కు ఈసారి బుద్ధిచెప్పిన తీరు ను ప్రపంచ దేశాలు మౌనంగానే ఆమోదించాయని చెప్పవచ్చు. రెండు దే శాల మధ్య ఉద్రిక్తతలు పెరిగి, అది యుద్ధంగా పరిణమించకూడదనే పలు దేశాలు హితవు పలికాయి. ప్రపంచ దేశాలకు ఉగ్ర దాడులపై భారత్ వైఖరి ఎలా వుండబోతున్నది, పాక్ ప్రదర్శిస్తున్న వైఖరి ఏమిటనేది వివరించాలని మోదీ ప్రభుత్వం సంకల్పించింది.

ఉగ్రతండాలను భారత్‌లో దాడులకు ఉసిగొల్పడం, భారత్ ప్రతిగా దాడులు చేస్తే అ ణ్వాయుధాలను బూచి చూపడం ఇకపై చెల్లదనేది భారత్ స్పష్టం చేస్తున్నది. అణ్వాయుధాలను చూపి బ్లాక్‌మెయిల్ చేసే ధోరణి విడనాడకపోతే పాకిస్థాన్ సైన్యం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనేది భారత్ ఈ సందర్భంలో ప్రపంచ దేశాలకు స్పష్టం చేయనున్నది.ఇందుకు సంబధించి కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రధన పార్టీలకు లేఖలు రాశారు. ప్రపంచ దేశాలకు భారత వాణిని బలంగా వినిపించే ఎంపీల పేర్లను పంపాలని కోరారు. అందుకు సమాధానంగా కాంగ్రెస్ పార్టీ, నలుగురు ఎంపీల పేర్లను పంపింది. అయితే.. ఆ పేర్లలో ఐక్య రాజ్య సమితి కీలక బాధ్యతలు నిర్వహించిన అనుభవంతో పాటుగా,విదేశీ వ్యవహార స్థాయి సంఘం చైర్మన్ గా ఉన్న సీనియర్ ఎంపీ శశిథరూర్ పేరు లేదు. మాజీ మంత్రి ఆనంద్ శర్మ, లోక్ సభలో కాంగ్రెస్ పార్టీ ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్, మరో ఇదరు ఎంపీలు సయ్యద్ నసీర్ హుస్సేన్, రాజా బ్రార్ పేర్లను కాంగ్రెస్ పార్టీ పంపింది. అయితే, ప్రభుత్వం విడుదలచేసిన జాబితాలో కాంగ్రెస్ నుంచి శశిథరూర్ పేరు ఉండటం అందర్నీ ఆశ్చర్యపరిచింది. కాంగ్రెస్ పంపిన జాబితాలో శశిథరూర్ పేరు లేకపోయినా ఆయన పేరును కేంద్రం ప్రకటించడం, వివాదంగా మారింది. మరో వంక. శశిథరూర్ అఖిలపక్ష బృందానికి నాయకత్వం నడిపించే అవకాశం దక్కడం ఆనందంగా ఉందన్నారు. పహల్గాం దాడి నుంచి ఇటీవల చోటుచేసుకున్న కార్యకలాపాలపై భారత వైఖరిని ప్రపంచ దేశాల ముందు చెప్పేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. దేశానికి తన సేవలు అవసరమైనప్పుడు తప్పకుండా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.సింధూ జలాలు పాకిస్థాన్‌కు వెళ్లకుంగా కట్టడి చేయాలన్న నిర్ణయంలోనూ మార్పు ఉండదని ప్రపంచ దేశాలకు స్పష్టంగా చెప్పాలని భారత విదేశాంగ కార్యదర్శి విక్రం మిస్రీ తాజాగా ఎంపీల ప్రతినిధి బృందానికి దిశానిర్దేశం చేశారు.

'ఆపరేషన్ సిందూర్' అనంతరం రెండు దేశాల మధ్య కాల్పుల విరమణకు అమెరికా మధ్యవర్తిత్వం నెరపిందా? అందుకు అవును అని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు చేసిన ప్రకటనను భారత ప్రభుత్వం పూర్వపక్షం చేస్తున్నా, కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో స్పష్టమైన ప్రకటనను అశిస్తున్నది. పార్టీ ఎంపీ శశిథరూర్‌ను ఎంపీల బృందంలో కేంద్ర ప్రభుత్వం చేర్చుకోవడం.. తమ అభిమతాన్ని కాదని రాజకీయం చేయడమేనని అ పార్టీ బీజేపీపై గుర్రుగా వుంది. ప్రపంచ దేశాల్లో ఈ ఏంపీల బృందం పర్యటించి ఏం సాధిస్తుందని పెదవి విరుస్తున్న పార్టీలూ ఉన్నాయి. ప్రతినిధి బృందంలో ఎంపీలు ఎవరనేది, ఆయా పార్టీల ప్రాతినిధ్యం అడగాలని.. కేంద్ర మే ఎలా పేర్లు ప్రకటిస్తుందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ముందు ఆగ్రహం వ్యక్తం చేసినా.. ఆ తర్వాత ఆమె మెత్తబడ్డారు.

# కేసీఆర్ దేవుడు

## కానీ ఆయన చుట్టూ దెయ్యాలున్నాయి

**"కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్లుంది"**

''అమెరికా నుంచి వచ్చేలోపు లేఖ లీక్ అయిందని హంగామా నడుస్తున్నట్టు తెలుస్తోంది. నేను చెప్పేది ఒకటే. రెండు వారాల క్రితం నేను పెద్దలు, గౌరవనీయులు కేసీఆర్ గారికి లేఖ రాశాను. గతంలో కూడా లేఖ ద్వారానే చెప్పేదాన్ని నా అభిప్రాయాలు. మొన్ననే చెప్పాను పార్టీలో కుట్రలు జరుగుతున్నాయని. కొద్ది రోజుల్లోనే అంతర్గతంగా రాసిన ఉత్తరం బహిర్గతం కావడం అంటే పార్టీలో ఏం జరుగుతుందో మనందరం, తెలంగాణ ప్రజలందరూ ఆలోచించాల్సిన విషయం. పార్టీలో అన్ని స్థాయిల్లో నాయకులు అనుకుంటున్న విషయాలు, సగం తెలంగాణలో నేను పర్యటించిన సమయంలో ప్రజలు అనుకుంటున్న విషయాలను లేఖలో చెప్పాను. నాకు వ్యక్తిగత ఎజెండా లేదు. ఎవరిపైనా ప్రేమా, ద్వేషం లేదు. అంతర్గతంగా రాసిన లేఖ, పార్టీలో ఎలా బహిర్గతం అయిందో ఎవరు చేశారో ఆలోచించుకోవాలి. పార్టీలో కోవర్టుల పని ఇది అనుకుంటున్నాను. వారిపై పార్టీ చర్యలు తీసుకోవాలి. కేసీఆర్‌కు వ్యతిరేకంగా ఏమీ చేయలేదు. పార్టీని బలోపేతం చేయడానికి ఫీడ్ బ్యాక్ వ్యవస్థ ఉండాలి. అదే చేశాను. కేసీఆర్ గారు దేవుడు. కానీ కేసీఆర్ చుట్టూ కొన్ని దెయ్యాలు ఉన్నాయి. వారి వల్ల చాలా నష్టం జరుగుతోంది. కూతుర్ని అయిన నా లేఖ బయటకు వచ్చిందంటే, ఇతర సామాన్యుల సంగతేంటి అనేది పార్టీలో చర్చ జరగాలి. తరచుగా నేను ఇచ్చే ఫీడ్ బ్యాకే తప్ప ఆ లేఖ ప్రత్యేకమేం కాదు. కానీ ఆ లేఖ బయటకు రావడం బాధాకరం. కాకపోతే ఈ లేఖ చూసి కాంగ్రెస్ బీజేపీ సంబరపడుతున్నాయి. కోతికి కొబ్బరి చిప్ప దొరికినట్టు ఉంది వారికి. కానీ అంత సీన్ లేదు. మా నాయకుడు కేసీఆర్ మాత్రమే. ఆయన నాయకత్వంలోనే బీఆర్ఎస్ ముందుకు వెళ్తుంది. పార్టీలో చిన్న చిన్న లోపాలు ఉంటే సరిచేసుకుని, చర్చించుకుని ముందుచూపుతో వెళ్తే పార్టీ పది కాలాలు చల్లగా ఉంటుంది. బీజేపీ, కాంగ్రెస్‌లు తెలంగాణకు ఒరగబెట్టేది ఏమీ లేదు. రెండూ తెలంగాణను ఫెయిల్ చేశాయి. రెండు పార్టీలకూ ప్రత్యామ్నాయం కేసీఆర్ నాయకత్వం మాత్రమే. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ముందుకు వెళ్తుంది'' అని విమానాశ్రయంలో మీడియాతో అన్నారు కవిత.

**ఏముందా లేఖలో..**

తన లేఖలో సానుకూల, ప్రతికూల రెండు అంశాలూ ప్రస్తావించారు కవిత. ముఖ్యంగా బీజేపీని కేసీఆర్ ఘాటుగా విమర్శించకపోవడాన్ని ఆవిడ ఆక్షేపించారు. ''రజతోత్సవ సభలో బీజేపీ గురించి తక్కువగా మట్లాడటం అనేది భవిష్యత్తులో ఆ పార్టీతో పొత్తు ఉంటుందనే ఊహాగానాలకు'' దారి తీస్తుందని కవిత వ్యాఖ్యానించారు. డాడీ అంటూ ఇంగ్లీషులో లేఖ ప్రారంభించారు. సుదీర్ఘ లేఖ రాసినందుకు సారీ అంటూ ముగించారు. మొత్తం చేతిరాతతోనే ఆ లేఖ ఉంది.



**పాజిటివ్ అంశాలు:**

ఆపరేషన్ కగార్, పహల్గాం మృతులకు సంతాపం. కాంగ్రెస్ విఫలం అని కార్యకర్తలతో చెప్పించిన విధానం. సభతో మొత్తంగా ఉత్సాహం వచ్చింది. ప్రసంగం అందరూ శ్రద్ధతో విన్నారు. రేవంత్ రెడ్డి పేరు తీయకుండా మాట్లాడటం, హుందాగా కనిపించింది. తెలంగాణ తల్లి, గీతం అంశాలపై మాట్లాడతారని ఆశించారు. తెలంగాణ అంటే బీఆర్ఎస్ అని చెప్తారని ఆశించారు. మొత్తంగా ప్రసంగంలో ఇంకాస్త పంచ్ ఆశించారు. అయినా కార్యకర్తలు, నాయకులు సభతో సంతృప్తిగా ఉన్నారు. పోలీసులకు చేసిన హెచ్చరిక కూడా బలంగా వెళ్లింది.

**నెగిటివ్ అంశాలు:**

చాలామంది మీతో ఫొటో దిగాలని, చేయి కలపాలని అంటుంటే సంతోషం వేసింది. కానీ జడ్పీటీసీ సభ్యులుగా, జడ్పీ ఛైర్మన్‌లుగా, ఎమ్మెల్యేలుగా పనిచేసిన వారు మిమ్మల్ని కలిసే అవకాశం దొరకడం లేదని బాధపడుతున్నారు. కొందరికే ఆ అవకాశం వస్తుందంటున్నారు. అందర్నీ కలవండి. కాంగ్రెస్‌పై నమ్మకం పోయింది. కానీ దానికి బీజేపీ ప్రత్యామ్నాయం అవుతుందేమో అని మన వారే అనుమానిస్తున్నారు. బీజేపీ గురించి రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడారు. దీంతో చాలామంది ఆ పార్టీతో భవిష్యత్తులో పొత్తు ఉంటుందనే ఊహాగానాలు మొదలుపెట్టారు. నేను కూడా మీరు బలంగా మాట్లాడలేదని భావిస్తున్నాను. నేను కూడా (బీజేపీ వల్ల) బాధపడ్డాను. మీరు బీజేపీని ఇంకాస్త టార్గెట్ చేయాల్సింది. ఎమ్మెల్సీ ఎన్నికలో పోటీ చేయకుండా బీజేపీకి సాయం చేశామనే సందేశం కాంగ్రెస్ బలంగా తీసుకెళ్లింది. కనీసం ఇప్పుడైనా పార్టీ తరపున రెండు రోజులు ప్లీనరీ పెట్టి, కార్యకర్తల అభిప్రాయాలు తీసుకుని, మార్గనిర్దేశం చేయండి. దీనిపై ఆలోచన చేయండి. సభలో బీసీలకు 42 శాతం, ఎస్సీ వర్గీకరణ అంశాలు మాట్లాడకపోవడం. ఉర్దూలో మాట్లాడకపోవడం, వక్ఫ్ బిల్లుపై మాట్లాడకపోవడం. పాత ఇంచార్జులకు సభ నిర్వహణ ఇవ్వడం, వారు ఉద్యమకారులకు సదుపాయాలు ఇవ్వకపోవడం కొన్ని నియోజకవర్గాల నుంచి వచ్చిన ఫిర్యాదు.

స్థానిక సంస్థల ఎన్నికల బీ ఫారాలు పాత ఇంచార్జులకు ఇస్తున్నారు చెబుతున్నారు. పంచాయితీ సర్పంచ్ కాకుండా, ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులు నేరుగా రాష్ట్ర పార్టీ నుంచి బీ ఫారాలు ఆశిస్తున్నారు. మీరు సభా వేదిక మీదకు వచ్చే ముందు పార్టీ ప్రారంభం అంటే 2001 నుంచి మీతో ఉన్న వారిని మాట్లాడనిస్తే బావుండేది. సాంస్కృతిక కార్యక్రమం ధూం ధాం ఆకట్టుకోలేదు.

### ప్రతిపక్షాలు ఏమంటున్నాయంటే..

దీనిపై ప్రతిపక్షాలు స్పందించాయి. బీజేపీ ఈ అంశంపై తేలికగా స్పందించగా, కాంగ్రెస్ నాయకులు మాత్రం పెద్ద సంఖ్యలో మాట్లాడారు. బీఆర్ఎస్ మాత్రం లేఖ నకిలీ కావొచ్చంటూనే, నిజమైనా పెద్ద విషయం కాదంటూ మాట్లాడారు.

''కవిత రాసిన లేఖను ప్రాధాన్యతతో చూడక్కర్లేదు. అది డాడీ-డాటర్ మధ్య అంతర్గత లేఖ. మునిగిపోతున్న నౌక లాంటి బీఆర్ఎస్ లాంటి పార్టీలో ఇలాంటివి జరగడం సహజం. డాడీ-డాటర్ లేఖ ఓ డ్రామా మాత్రమే. బీఆర్ఎస్ పార్టీ డాడీ-డాటర్-సన్ పార్టీ. ఇది నాలుగు స్తంభాల ఆటలాంటిది. కవిత రాసిన లేఖలో తెలంగాణలో ప్రత్యామ్నాయంగా బీజేపీనే ఉందని ప్రజలు అనుకుంటున్నట్లు ఆమె చెప్పింది. అదే ప్రజలు నమ్ముతున్నారు. ఓడిపోయిన పార్టీ గురించి మేం పట్టించుకోం'' అని వ్యాఖ్యానించారు బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.

''కాంగ్రెస్ ఆరోపణలకు బలమిస్తూ కవిత లేఖ ఉంది. బీజేపీతో బీఆర్ఎస్ ఎందుకు స్నేహంగా ఉందని కవిత అడిగారు. అదే ప్రశ్న మేం అడిగితే రాజకీయం అన్నారు. పెద్ద ఎత్తున కేంద్రం, రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నా, దేశ వ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం తప్పు చేస్తున్నా కేసీఆర్ ఎందుకు ప్రశ్నించడం లేదని కాంగ్రెస్ అడిగితే రాజకీయం అన్నారు. ప్రజాస్వామ్యానికి అవకాశం లేని పార్టీ బీఆర్ఎస్. సొంత పార్టీ అధ్యక్షుడు సామాన్య కార్యకర్తలను కలవడం లేదు. మేము ముందు నుంచీ చెప్తున్నాం బీజేపీ, బీఆర్ఎస్ వేరువేరు కాదని. దిల్లీలో దోస్తీ, గల్లీలో కుస్తీ లాగా వ్యవహరిస్తున్నారు. అన్ని ఎన్నికల్లో సహకరించుకుంటున్నాయి ఆ పార్టీలు'' అని విమర్శించారు కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్.

''ఈ లేఖ వల్ల వచ్చే నష్టమేమీ లేదు. కొందరు మీడియా వాళ్ళు కావాలని దాన్ని హైలెట్ చేస్తున్నారు. ఆ లేఖలో కొత్త విషయాలేమీ లేవు. కార్యకర్తలు చర్చించుకునే విషయాలే ఉన్నాయి. ఇతర పార్టీలు తమ సమస్యలు చూసుకుంటే మంచిది. ఒకవేళ లేఖ కవితే రాసినా అది అంతర్గత అంశం. మోదీని కేసీఆర్ విమర్శించినట్టు ఎవరూ విమర్శించలేదు. ఫాసిస్ట్ ప్రధాని అన్నారు కేసీఆర్'' అని అన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్.

# ఫార్మా సిటీలో మత్స్యకారులకు ఉపాధి కల్పించండి

■ ప్రజా దర్బార్లో ఎమ్మెల్యేని కోరిన గ్రామ సర్పంచ్ చింతకాయల

**జయభేరి, పరవాడ:**



అనకాపల్లి జిల్లా, పరవాడ మండలంలో గల ముత్యాలమ్మపాలెం, దిబ్బపాలెం, జలారిపేట, సమ్మంగిపాలెం అను నాలుగు మత్స్యకార గ్రామాలు ఉన్నాయి. ఈ నాలుగు గ్రామాలలో సుమారు 10000 మంది మత్స్యకారులు చేపల వేటే జీవనాధారంగా చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. పరవాడలో గల రాంకీ ఫార్మాసిటీలో గల ఫార్మా పరిశ్రమలు పైప్ లైన్ల ద్వారా వ్యర్థ జలాలను సముద్రంలోకి విడిచి పెట్టడం వలన సముద్రజలాలు కలుషితమై ఆయా గ్రామాల జీవనాధారమైన మత్స్యసంపద నాసనమౌతున్నది. మత్స్యకారులకు చేపల వేట సాగర, పూట గడవడమే కష్టమౌతున్నది. సరైన ఆదాయం లేక పిల్లలను చదివించుకోలేక నానా అవస్థలు పడుతున్నారు. ఉపాధి కొరకు ఇతర గ్రామలకు వలసలు వెళ్ళిపోతున్నారు. ఫార్మా పరిశ్రమల కాలుష్యం బారి నుండి మత్స్యకారులను రక్షించవలసినదిగా కోరుతున్నాము. గతంలో ఫార్మాసిటీలో ఉన్న ఫార్మా పరిశ్రమలలలో మత్స్యకారులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని ఆమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భంగాను జిల్లా ఉ న్నతాధికారుల సమక్షంలో ఫార్మా కంపెనీల యాజమాన్యం వారు మా గ్రామానికి చెందిన 500 మంది మత్స్యకారులకు ఉ ద్యోగాలు ఇస్తామని వ్రాతపూర్వకంగా 2012వ సంవత్సరంలో హామీ ఇచ్చియున్నారు. అలాగే మత్స్యకారులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని 2012వ సంవత్సరంలో ఎస్టీపిసిసింహాద్రి గేటు ఎదుట మత్స్యకారులంతా 10 రోజుల పాటు వంటావార్పు ద్వారా నిరసన తెలపడంతో ఉన్నతాదికారుల సమక్షంలో 60 మంది మత్స్యకారులకు ఉద్యోగాలు ఇస్తామని ఎన్టిపిసి అధికారులు హామీ ఇచ్చియున్నారు. నేటివరకు ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలుగాని ఎన్టిపిసి యాజమాన్యంగాని ఇచ్చిన హామీలను నెరవేర్చలేదుకావున మత్స్యకారులందు దయుంచి ఫార్మాసిటీ, ఎన్టిపిస్ లో మత్స్యకారులకు రావలసిన ఉద్యోగాలను ఇప్పించి మత్స్యకారులను ఆదుకున్నట్లయితే మొత్తం మత్స్యకారులంతా పార్టీలకతీతంగా మీకు రుణపడి ఉంటామని తెలియజేసుకుంటున్నాము అని పరవాడ ఎంపీడీవో ఆఫీస్ లో ప్రజా దర్బార్ లో ముత్యాలమ్మపాలెం సర్పంచ్, ఉమ్మడి విశాఖ జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాష్ట్ర మత్స్యకార సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు ,మత్స్యకార నాయకులు, కొవిరి రాయుడు, చింతకాయల అప్పారావు, సమ్మంగి సోమేశ్వరరావు ఒలిశెట్టి అప్పలరాజు, కణితి చినసోమేశ్వరరావు, సమ్మంగి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి ఓఎస్డీనంటూ మోసం

**జయభేరి, హైదరాబాద్, మే 23:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతను మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్. గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడినట్టు రికార్డు ఉంది. శ్రీకాకుళం జిల్లా బుడమూరు నాగరాజు అనే వ్యక్తి మరోసారి మోసాలు చేస్తూ పోలీసులకు చిక్కాడు. ఈసారి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరు చెప్పి వివిధ సంస్థల నుంచి వసూళ్లకు పాల్పడినట్టు కేసు నమోదు అయింది. ఈ మేరకు గురువారం పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓఎస్డీని అని చెప్పుకొని వివిధ సంస్థల నుంచి వసూళ్లకు పాల్పడ్డాడు. ఆంధ్రా రంజీ మాజీ క్రికెటర్ అయిన నాగరాజుది శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేట. ఇలా ప్రముఖుల పేర్లు చెప్పుకొని ఈజీగా డబ్బులు సంపాదించే మోసాలు ఎప్పటి నుంచో చేస్తున్నాడు. గతంలో ఇలాంటి కేసుల్లోనే ఇరుక్కున్నాడు. అయినా తన బుద్ధి మార్చుకోలేదు. మళ్లీ అలాంటి ప్రయత్నం చేసి అరెస్టు అయ్యాడు. ఈసారి కూడా సీఎం రేవంత్ రెడ్డి పేరు చెప్పి వసూళ్లకు ప్రయత్నించాడు. రేవంత్ రెడ్డి ఓఎస్డీ పేరుతో ఫేక్ మెయిల్ ఐడీలు, ఇతర గుర్తింపు కార్డులు సృష్టించి వివిధ సంస్థలను బెదిరించాడు. వ్యాపారులకు ఫోన్‌లు చేసి వసూళ్ల దందా మొదలు పెట్టాడు. కొందరు వ్యాపారులు ఆరా తీస్తే ఇదంతా ఫేక్ అని తెలిసింది. దీంతో విషయాన్ని సీఎంవో అధికారులకు చేరవేశారు. ముఖ్యమంత్రి పేరుతో దందా చేస్తున్న వ్యక్తిపై సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు అందింది. కేసు నమోదు చేసిన పోలీసులు నాగరాజుపై నిఘా పెట్టి అరెస్టు చేశారు. శ్రీకాకుళంలో ఉండగానే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి హైదరాబాద్ తీసుకొచ్చారు. అతని వద్ద ఉన్న ఫోన్, ఇతర గాడ్జెట్‌స్‌ను సీజ్ చేశారు. నాగరాజు గతంలో కూడా ఇలాంటి మోసాలకు పాల్పడ్డాడు. 2020లో ప్రముఖుల పేర్లు చెప్పుకొని వ్యాపారులను బెదిరించి డబ్బులు వసూళ్లు చేసేందుకు యత్నించాడు. అప్పుడు కూడా కేసులు నమోదు అయ్యాయి. ప్రస్తుతం అతనిపై నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ నాంపల్లి కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఒకటికాదు రెండు కాదు పదిహేనుకుపైగా కేసుల్లో ఇతని ప్రమేయం ఉందని పోలీసులు చెబుతున్నారు.

## కీసరలో యువజన కాంగ్రెస్ సమావేశం

■ హాజరైన మంత్రి శ్రీధర్ బాబు

**జయభేరి, మేడ్చల్:**

కీసర మండలంలోని బాలవికాస కేంద్రంలో ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరంలో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశం కోసం నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీతో పాటు రాహుల్ గాంధీలు ఎన్నో త్యాగాలు చేశారని వారి త్యాగాలతో పాటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేయాల్సిన కృషి తదితర అంశాలపై శిక్షణ ఇస్తామన్నారు మంత్రి శ్రీధర్ బాబు. రాజకీయ దురుద్దేశంతోనే ఎలాంటి ఆధారాలు లేకుండానే సీఎం రేవంత్ రెడ్డి పై ఈడీ ఛార్జ్ షీట్ లో పేరు నమోదు చేసి కేసు పెట్టిందని ఆరోపించిన ఐటీ శాఖ మంత్రి దిద్దిళ్ళ శ్రీధర్ బాబు , బీఆర్ఎస్, బీజేపీ కలిసి ఈ డ్రామాకు తీశారని , సీఎం రేవంత్ రెడ్డి పేరును ఛార్జ్ షీట్ లో నమోదు పై తీవ్రంగా ఖండించారు మంత్రి శ్రీధర్ బాబు. యువజన కాంగ్రెస్ సమావేశం లో పలువురు ముఖ్య నాయకులతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు ఏకగ్రీవంగా ఎన్నిక

**జయభేరి, సైదాపూర్ :**



సైదాపూర్ పురుషుల పొదుపు సంఘంలో 24వ మహాసభ ఘనంగా నిర్వహించడం అయినది తదనంతరం అధ్యక్ష ఉపాధ్యక్షులు ఎన్నిక నిర్వహించడమైనది, అధ్యక్షులుగా పైడిపల్లి రవీందర్ గౌడ్ ఎన్నికయ్యారు. తను మాట్లాడుతూ.. సంఘంలో సభ్యులు తమ తమ పొదుపులు అప్పులు సమయానికి చెల్లించి సంఘ తోడ్పాటుకు సహకరించాలని కోరుతూ ఈ సంవత్సరం వార్షిక నివేదికలో సంఘ వార్షిక మిగులు 2,41,160రూపాలు పొందడంజరిగింది. ఈమిగులను సంఘంలోనిసభ్యులందరికీ వారి లావాదేవీల నిమిత్తం వారికి జమ చేయడమైనది ఇట్టి కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పైడిపల్లి రవీందర్ గౌడ్ ఎన్నికల అధికారి కొత్తకొండ అమరేందర్, పర్యవేక్షకులు వేములకిషోర్, ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడమైనది. అధ్యక్షులుగా పైడిపల్లి రవీందర్ గౌడ్ ఉపాధ్యక్షులుగా కోడం సురేష్, పాలకవర్గ సభ్యులుగా ఖమ్మం రమేష్, పోలోజు నరసింహ చారి, వేముల కిషోర్, వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు అనగోని పరశురాములు, దొనికిన మారుతి, అనగోని శ్రీనివాస్, బొంగోని రమేష్, పైడిపల్లి రమేష్, భూపెల్లి యశ్వంత్, సమితి ఘనకులు అనగోని వీరన్న, ముజ్జిగ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధి ఉండక్కర్లే.. సెల్లార్ తొవ్వుతుంటే గల్లాలు నింపుకుంటున్నారా..!?

■ అమ్ముడు పోతున్నావా ఏసిపి..!?
■ అసలు ఉద్యోగం ఎందుకు చేస్తున్నవమ్మ..!?
■ మాజీ నేతలే అ..క్రమ నిర్మాణంలో నెంబర్ వన్..!?
■ రెసిడెన్షియల్ అనుమతులతో అక్రమ కమర్షియల్ భవన నిర్మాణం
■ అదనంగా పెంట్ హౌస్, అక్రమ సెల్లార్
■ పర్మిషన్లు నిల్.. అక్రమ నిర్మాణాలు ఫుల్...
■ సిగ్గు లేకుండా బూతల్లిని చొరబడుతున్న పట్టించుకోరా..!?
■ జిహెచ్ఎంసి సర్కిల్ 5లో జరిగే సంగతి మీకు తెలవదా!?
■ పర్మిషన్ ఒకరి పేరు మీద.. మెయింటైన్ చేసుడు మాజీ రాజకీయ నాయకుల పనా!?

**జయభేరి, సరూర్నగర్ :**



సరూర్నగర్ సర్కిల్ పరిధిలో అనేక అక్రమా నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. కమిషనర్లు మారుతున్నారు. కానీ టౌన్ ప్లానింగ్ అధికారులే ఎంత చెప్పినా పట్టించుకోవడం లేదు.. ఎందుకంటే కరెన్సీ వాసనకి అలవాటు పడ్డారో ఏమో తెలియదు కానీ అక్రమ నిర్మాణాలను యదేచ్ఛగా ప్రోత్సహిస్తూ వస్తున్నారు... సరూర్నగర్ తూర్పు కమాన్ కు ఎదురుగా ఓ భారీ భావనం అక్కడ నిర్మాణమవుతుంది. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్తో పాటు ఆరు అంతస్తులు కడుతుంటే దాని నిలిపేందుకు అధికారులు చర్య తీసుకున్నది మాత్రం శూన్యం. సరూర్నగర్ డాక్టర్స్ కాలనీ ప్లాట్ నెంబర్ 166, రోడ్ నెంబర్ 5 లో ఫకీర్ శ్రీకాంత్, సన్నాఫ్ ప్రతాపరెడ్డి, 334 సర్వే మీటర్స్ స్థలంలో ఒకే భవనం నిర్మాణానికి వన్ స్టిల్ టు ఫోర్ రెసిడెన్షియల్ నిర్మాణం. ఫైల్ నెంబర్ 004368/GHMC/2123/LBN2/2024BP, పర్మిట్ నెంబర్ 2006/GHMC/LBN/2024BP, తేదీ జులై 3, 2024 పేరుతో వన్ స్టిల్ టు ఫోర్ అంతస్తులకు రెసిడెన్షియల్ అనుమతి తీసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ గా ఐదంతస్తులు నిర్మాణంతో పాటు అక్రమ సెల్లార్ ని చేపట్టారు. నేను నిర్మిస్తాను ఎవరు అడ్డుకుంటారో.. అడ్డుకోండి? అనే రీతిలో అన్ని తానే చేస్తున్నాడు. ఒక నాయకుడు.. ఆయన చేసే అక్రమ నిర్మాణాలను చూస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమాలకు వంత పాడుతున్నట్లుగా ఉందంటూ స్థానికులు, ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ అసలు విషయం ఏంటో తెలుసుకొని తక్షణమే దీనిపై స్పందించి సంబంధిత అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.. సరూర్నగర్ సర్కిల్ 5 కార్యాలయం వెళ్లే మెయిన్ రోడ్ లో రాఘవేంద్ర హోటల్ పక్కన నిర్మాణం చేపట్టారు. సర్కిల్ రహదారి పక్కనే అక్రమ నిర్మాణం. మున్సిపల్ అధికారులంతా ఈ రహదారి పై నిత్యం రాకపోకలు నిర్వహిస్తూ కళ్ళు కనిపించిన చర్యలు మాత్రం ఉండవు. ఆంతర్యం ఏమిటో అంతుచిక్కడం లేదు. అధికారులు కమిషన్ను కక్కుర్తి పడడం వల్లే అక్రమార్కులు అరాచకాలు కొనసాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు.





## సీఎం రేవంత్ రెడ్డి సహాయక నిధి చెక్కు పంపిణీ

**జయభేరి, సైదాపూర్ :**

సైదాపూర్ మండలం కేంద్రంలో ఆకునూరు గ్రామంలో సీఎం సహాయక నిధి చెక్కులు రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో.. నెల్లి రజిత రూ. 17,500/, ఎదులకంటూ కవిత రూ. 17,500/, బొజ్జ శ్రీనివాస్ రూ. 60,000. ఈ చెక్కులను నేరుగా లబ్ధిదారులకు వారి ఇంటికి వెళ్లి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ మద్దూరి రజిత రవీందర్ రెడ్డి, లింగారెడ్డి, నాగిరెడ్డి, సంపత్ రెడ్డి, ఆరేపల్లి కుమార్, బత్తుల వీరయ్య, మిట్టపల్లి రమాకాంత్, గంగం తిరుపతి రెడ్డి, ఉప్పుల మాధవి రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, చిట్టి వాణి శ్రీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి


■ ఐకెపి సెంటర్ ను పరిశీలిస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి



**జయభేరి, వర్గల్, మే 23 :**

మండలం లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి అధికారులను కోరారు. మండలంలోని నెంటూర్ ఐకెపి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, అకాల వర్షానికి తడసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించాలని మండల వ్యవసాయ అధికారి శేషశయనకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదారం మాజీ ఉప సర్పంచ్ ఎల్లం, బూత్ అధ్యక్షులు ఎర్రవల్లి వెంకట్ గౌడ్, ఎర్రవల్లి ప్రవీణ్ గౌడ్, రామాంజనేయులు, శ్రీపతి, నాయకులు ప్రదీప్ గౌడ్, శంకర్ గౌడ్, ఎర్రవల్లి మధు గౌడ్, కిచ్చుగారి పాండు, శ్రీనివాస్ మరియు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అనిల్



**జయభేరి, వర్గల్, మే 23 :**

తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం వారి నివాసంలో కలిసి శాలువతో సత్కరించి,పూలబోకెతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి.. మంత్రిని కలిసిన వారిలో గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందకుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు ముకుంద్ రెడ్డి, వెంకటేష్, భాస్కర్, శ్రీకాంత్, గణేష్ తదితరులున్నారు.

## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన ఆర్టిఐ కమిషనర్



**జయభేరి, తుర్కపల్లి, మే 23 :**

తుర్కపల్లి మండలం దత్తాయ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్ రోడ్డు ప్రమాదంలో కాలుకు శస్త్ర చికిత్స కావడంతో రాష్ట్ర ఆర్టిఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి శుక్రవారం పరామర్శించారు ఈ కార్యక్రమంలో దేవరుప్పల మల్లేష్, ధ్యాన బోయిన మల్లేష్ ,ఎరుకల వెంకటేష్ గౌడ్, జేరిపోతుల చంద్రయ్య, ధ్యాన బోయిన నవీన్, కార్తీక్, గొప్ప కొండల రెడ్డి, ధ్యాన బోయిన బొంతయ్య, ప్రవీణ్ ,గుజ్జుక రామచంద్రయ్య, పోశయ్య, బండారి శీను పాల్గొన్నారు.

## మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల బ్రోచర్ ఆవిష్కరణ



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన గోడ పత్రిక (బ్రౌచర్) ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. 12,000 పుస్తకాలు కలిగిన సువిశాల లైబ్రరీ అందుబాటులో ఉందని, ఆధునిక సదుపాయాలతో కలిగిన ల్యాబ్, లేబరేటరీస్ సౌకర్యం ఉందని తెలిపారు. ఇక్కడి వాతావరణం చాల ఆహ్లాదకరంగా ఉంటుందని, ఇక్కడి విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. సిపిడిసి సెక్రటరీ లయన్స్ డాక్టర్ పిజె షాంసన్, వైస్ ప్రిన్సిపల్ అడ్మిషన్ కోఆర్డినేటర్, దోస్త్ కోఆర్డినేటర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పారిశుద్ధ్యం లోపించి ప్రబలుతున్న విష జ్వరాలు

- విఎల్ఎన్ పురం గ్రామంలో గ్రామస్తులు ఫిర్యాదు చేసిన పట్టించుకోని గ్రామ సెక్రెటరీ

**జయభేరి, పరవాడ :**

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పి బోనంగి గ్రామ పంచాయతీ శివారు వి ఎల్ ఎన్ పురం గ్రామంలో నెలలు తరబడి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్గంధంతో నిండి విపరీతమైన దోమలు చెడు వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు విష జ్వరాలు వాంతులు విరోచనాలతో అనారోగ్యనికి గురవుతున్నారు. ఈ విషయం గ్రామ సెక్రెటరీ శ్రీనివాసరావుకి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవట్లేదని గ్రామ ప్రజల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్ని తీర్చిదిద్దే పనిలో ఉంటే ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం దీనికి పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు పారిశుద్ధ్య కార్మికులను ప్రశ్నించగా కాలువలు తీసే పనిముట్లు మా దగ్గర లేవని సమాధానం చెబుతున్నారు. గ్రామాన్ని గాలికి వదిలేసిన గ్రామ సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని లేని యెడల ఈ విషయంపై ప్రజలు ఉన్నతిదికారులకు ఫిర్యాదు చేయడానికి సిద్ధాపడుతున్నారు.

## పరవాడ మండలంలో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే పంచకర్ల




**జయభేరి, పరవాడ :**

పరవాడ మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి పరవాడ మండలంలో వివిధ గ్రామాల నుండి పలు సమస్యలపై వచ్చిన ప్రజల నుండి 105 అర్జీలను స్వీకరించి ఇందులో ముఖ్యంగా రెవెన్యూ పరమైన సమస్యలు, ఎన్ టి పి సి మరియు హిందుజా కంపెనీలకు భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఫార్మా కంపెనీ విడుదల చేస్తున్నా వ్యర్థాలు వల్ల పచ్చటి పొలాలు మరియు భూగర్భ జలాలు కలుషితం , పెన్షన్స్ మంజూరు కొరకు, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కొరకు,తాగునీటి సమస్య కొరకు, గ్రామాలలో విద్యుత్తు సరఫరా అంతరాయం, ఇంటి పట్టాల సమస్యలు, రోడ్డు మరమ్మత్తుల కొరకు, డ్రైన్లు కల్వర్టెస్ నిర్మాణం కొరకు మరియు చెరువులు , పార్కులు సుందరీకరణ కొరకు పరవాడ మండలంలో వివిధ గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలని అర్జీ దారుల నుండి వినతి పత్రాలను స్వీకరించి సంబంధిత అధికారులకు ఆ యొక్క సమస్యను వివరించి తొలితిగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు పంచకర్ల రమేష్ బాబు సూచనలు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి రమేష్‌నాయుడు, జోన్ 6 జోనల్ కమిషనర్ శేషాద్రి ,పరవాడ మండలం మండల రెవెన్యూ అధికారులు మండల ప్రజా పరిషత్ అధికారులు, వివిధ విభాగాలకు సంబంధించిన ఉన్నతాధికారులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.



## ఆపదలో ఉన్న వారి నీ ఆపద్బాంధవుడులా ఆదుకున్నగోలి



**జయభేరి, గుడిపల్లి :**

బిఆర్ఎస్ యువ నాయకులు గోలి గిరి చేయూత ఇటీవలే గుడిపల్లి మండలం సింగరాజు పల్లి గ్రామంలోని, అనారోగ్యంతో మృతి చెందిన, కొమిరె ఎల్లమ్మ కుటుంబాన్ని, ఓర్స్ వెంకమ్మ కుటుంబాన్ని, రోళ్లకళ్ళు గ్రామంలోని, అందుగుల కొండలు, కుటుంబాన్ని,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వల్లపు రెడ్డి ఆధ్వర్యంలో, పరామర్శించటం జరిగింది. ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవుడులా,అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి గోలి గిరి, స్థానికులు కొమరే వెంకటేశ్, రాంబాబు, సత్యనారి, శ్రీరాములు సమాచారం మేరకు, కుటుంబాల యొక్క ఆర్థిక స్థితిగతులు తెలుసుకున్న సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ యువ నాయకులు గోలి యాదగిరి, మానవత దృక్పథంతో, వారి కుటుంబాలకు, కర్మ కార్యక్రమాలకు గాను, తనవంతుగా బియ్యం, నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ ముఖ్య సలహాదారులు అర్వపల్లి నరసింహ, మాజీ మార్కెట్ డైరెక్టర్ యర్ర యాదగిరి, బాష్పాక రవి, గణపురం సైదులు, కృష్ణారెడ్డి, మారపెల్లి తుల్చమ్మ, పచ్చిపాల లింగయ్య, శ్రీను, కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో తెలంగాణ తొలి ఆపిల్ ప్రీమియం

- పార్టనర్ స్టోర్‌ను ప్రారంభించిన ఆప్ట్రోనిక్స్

**జయభేరి, హైదరాబాద్ మే 23 :**



భారతదేశంలో అతిపెద్ద ఆపిల్ ప్రీమియం రీ సెల్లర్ అయిన ఆప్ట్రోనిక్స్, తెలంగాణ తొలి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లో వైభవంగా ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ స్టోర్, పూర్తి స్థాయిలో మార్పు చేయబడింది. ఈ స్టోర్‌లో ఇప్పుడు ప్రత్యేకమైన ఆపిల్అధీకృత సర్వీస్ సెంటర్ కూడా ఉంది, ఇది ఒకే చోట సమగ్రమైన ఆపిల్ అనుభవాన్ని అందించనుంది. ఈ స్టోర్ ప్రారంభం ఆప్ట్రోనిక్స్‌కు మాత్రమే కాకుండా, తెలంగాణలోని ఆపిల్ రిటైల్ కార్యకలాపాలకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. దాని మెరుగైన డిజైన్ మరియు వృద్ధి చేయబడిన కస్టమర్ అనుభవంతో, ఈ కొత్త ప్రీమియం పార్టనర్ స్టోర్ ఆపిల్ యొక్క ఉత్తమ ప్రపంచ రిటైల్ ప్రమాణాలను కలిగి ఉంది. ఆవిష్కరణలు, లీనమయ్యే సేవను కలుసుకునే ప్రాంగణాన్ని సృష్టిస్తుంది.ప్రత్యేక మైన ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా, స్టోర్‌ను సందర్శించే కస్టమర్‌లు తాజా ఐఫోన్‌లు, మ్యాక్‌బుక్‌లు, ఐప్యాడ్‌లు మరియు ఉపకరణాలతో సహా ప్రతి ఉత్పత్తిపై కనీసం 12% తగ్గింపును పొందవచ్చు.

**వేడుకలు అక్కడితో ఆగవు...**

ఆపిల్ కేర్ సేవలతో ప్రొటెక్ట్ + పై ఫ్లాట్ 50% తగ్గింపు
పాత స్మార్ట్‌ఫోన్‌లు లేదా ల్యాప్‌టాప్‌లను మార్చుకున్నప్పుడు రూ. 10,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్
సర్టిఫైడ్ ఆపిల్ నిపుణుల చేత స్టోర్‌లో మార్గదర్శకత్వం.
కొత్తగా ఇంటిగ్రేటెడ్ సర్వీస్ సెంటర్‌లో తక్షణ అప్‌గ్రేడ్ మరియు మరమ్మతు సహాయం

"ఆపిల్ యొక్క రిటైల్ లక్ష్యంను ప్రతిబింబించే రీతిలో తీర్చిదిద్దిన స్టోర్‌తో ఆపిల్ ప్రీమియం పార్టనర్ అనుభవాన్ని హైదరాబాద్‌కు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నామని, ఈ ప్రారంభం ఆపిల్ యొక్క తాజా సాంకేతికతకు అసాధారణమైన సేవ , లభ్యతను అందించడంలో మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది" అని ఆప్ట్రోనిక్స్ వ్యవస్థాపకుడు సుతీందర్ సింగ్ అన్నారు."తెలంగాణలో మొట్టమొదటి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను ప్రారంభించడం గౌరవంగా భావిస్తున్నామన్నారు.. ఇది స్టోర్ కంటే ఎక్కువ ఇది మా బ్రాండ్ నైతికత , మా కస్టమర్‌లు మాపై ఉంచిన నమ్మకానికి ఒక వేడుక. ఇంటిగ్రేటెడ్ సర్వీస్ సెంటర్, ప్రత్యేకమైన "తెలంగాణలో మొట్టమొదటి ఆపిల్ ప్రీమియం పార్టనర్ స్టోర్‌ను ప్రారంభించడం గౌరవంగా భావిస్తున్నాము.

ఇది స్టోర్ కంటే ఎక్కువ ఇది మా బ్రాండ్ నైతికత , మా కస్టమర్‌లు మాపై ఉంచిన నమ్మకానికి ఒక వేడుక. ఇంటిగ్రేటెడ్ సర్వీస్ సెంటర్ మరియు ప్రత్యేకమైన ప్రారంభోత్సవ ఆఫర్‌లతో, మా కస్టమర్‌ల కోసం యాపిల్ కొనుగోలు, యాజమాన్య అనుభవాలను పెంచడానికి మేము సంతోషిస్తున్నామన్నారు." అని ఆప్ట్రోనిక్స్ సీఈఓ మేఘనా సింగ్ అన్నారు.ఇనార్బిట్ మాల్‌లోని కొత్త స్టోర్ అత్యాధునిక ఆపిల్ ఉత్పత్తులకు కేంద్రంగా మాత్రమే కాకుండా, సౌకర్యవంతమైన సేవ, నిపుణుల సలహా కోసం గమ్యస్థానంగా కూడా పనిచేస్తుంది. మీరు మీ మొదటి ఐఫోన్‌ను కొనుగోలు చేయాలనుకుంటున్నా లేదా పాత మ్యాక్‌బుక్‌ను విక్రయించాలనుకుంటున్నా, ఆప్ట్రోనిక్స్ ఇనార్బిట్ ప్రతి కస్టమర్ ప్రయాణం ప్రీమియం అని నిర్ధారిస్తుంది.ఈ ప్రతిష్టాత్మక ప్రారంభోత్సవాన్ని వేడుక జరుపుకోవడానికి మీరందరూ మాతో చేరాలని మేము ఆహ్వానిస్తున్నాము.

ఈ గర్వించదగ్గ క్షణంలో భాగం అవ్వండి, తెలంగాణలో ఆపిల్ రిటైల్ భవిష్యత్తు కార్యకలాపాలను ఆస్వాదిస్తూ ప్రత్యేకమైన ఆఫర్‌లను సొంతం చేసుకోండి. హైదరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్‌లోని ఆప్ట్రోనిక్స్‌ను సందర్శించండి ఇక్కడ ఆవిష్కరణలు శ్రేష్ఠతను కలుస్తాయి.నిబంధనలు & షరతులు వర్తిస్తాయి.

# వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

- రైతులకు సరిపడా సంచులు, లారీలను ఏర్పాటు చేయాలి.
- రైతులను మోసం చేస్తున్న మిల్లు యజమానులపై చర్యలు తీసుకోవాలి
- సంద బోయిన ఎల్లయ్య, సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

**జయభేరి, గజ్వేల్, మే 23 :**



జిల్లాలో వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని, ఐకెపి మరియు కోపరేటివ్ సొసైటీ పరిధిలో కొనుగోలు కేంద్రాలలో సరిపడ సంచులు, అందుబాటులో లారీలను ఉంచాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో వడ్లు తడవడం జరిగిందని పూర్తిగా వడ్లను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు సంచులు లేక లారీలు రాకపోవడంతో అనేక గ్రామాల్లో ఐకెపి సెంటర్లలో వడ్లు ఉంటున్నాయని అన్నారు.

జగదేవ్పూర్ మండలం తిమ్మాపూర్ కొనుగోలు కేంద్రంలో వడ్ల తేమ 11% వచ్చిన తడిచిన సంచుల్లో నింపడంతో మార్కెట్లో 43 కిలోలు భర్తి పెట్టి, జోకడం జరిగిందని మరల రైస్ మిల్ కు పోయిన తర్వాత సంచికి రెండు కిలోల చొప్పున తొలగించి ఓచర్ రాయడం జరిగిందని అన్నారు.

వడ్లు తడవకుండానే క్వింటాల్కు పది కిలోలు చొప్పున కటింగ్ చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు రైతులను అనేక విధాలుగా మోసం చేస్తున్న మిల్లు యజమానులపై చర్యలు తీసుకోవాలని రైతు కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న పరిణామాలను రైతులు కనుక్కోవాలని, హమాలి పైసలు కూడా రైతుల నుండి కటింగ్ చేయడం జరుగుతుంది ప్రభుత్వం వెంటనే అమలు పైసలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు బండ స్వామి, రంగారెడ్డి, మాసాన్పల్లి కనకయ్య పాల్గొన్నారు.

# పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకు రావడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం



- ప్రతి సెంటు భూమికి సాగు నీరు అందిస్తా
- నాలో చివరి రక్తపు బొట్టు ఉన్నంత వరకు ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తా
- ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటా ఆనందం
- ప్రజా ప్రభుత్వంలో పేదవాడికి ఎలాంటి ఆపద రానివ్వం
- ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం.. ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ప్రభుత్వం నుంచి మంజూరు అయిన 271మంది లబ్ధిదారులకు 1,07,63,250 / రూపాయల విలువ గల CMRF చెక్కులు పంపిణీ చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తోంది అని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి లాంటి పథకాలు ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు భరోసా ఇస్తున్నాయి అని పేర్కొన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని ప్రతి అర్హత లబ్ధిదారునికి ఈ పథకాల ద్వారా లాభాలు చేరేలా నిత్యం కృషి చేసి,ప్రజల సంతోషమే నా ప్రోత్సాహం, అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు, NSUI నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపు ద్వారానే రేషన్ పంపిణీ


- రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసిన మండల రేషన్ డీలర్ల
- ఎమ్మెల్యే పంచకర్లని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రేషన్ షాప్ డీలర్స్

**జయభేరి, పరవాడ:**

పరవాడ మండలంలో గల రేషన్ షాపు డీలర్లు పరవాడ ఎంపీడీవో ఆఫీస్ లో ప్రజా దర్బార్ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎండియు వ్యవస్థను రద్దు చేస్తూ రేషన్ షాపు డీలర్ల ద్వారానే రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపేందుకు, రేషన్ డీలర్ల సమస్య పరిష్కారం కోసం వారి విన్నపాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి, మంత్రి నారా లోకేష్ దృష్టికి అనేక మార్లు తీసుకెళ్లి సమస్యను పరిష్కరించినందుకు గాను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ను మర్యాదపూర్వక కలుసుకుని శాలువ కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పరవాడ పైడిమాంబ గుడి దగ్గర, నిత్యాసర వస్తువులు ప్రజా పంపిణీ కార్యక్రమంలో భాగంగా గత ప్రభుత్వం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వ్యాన్లు విధానమును రద్దు పరిచిన నందు గాను, సీఎంకు, డిప్యూటీ సీఎం చిత్రపటాలకి పాలాభిషేకం చేస్తూ హర్షధ్వానాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండలం రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్ కట్టమూరి రాజు, సెక్రెటరీ, సమ్మంగి సోమేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ ఎస్ నర్సింగరావు, జి చంద్రరావు, బి రాజ్ కుమార్, కె రవణమ్మ, సీనియర్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో జీహెచ్ఎంసి ఏసీపీ

- బిల్లింగ్ అనుమతికి లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అసిస్టెంట్ టౌన్ ప్లానర్ విట్టాల్ రావు.
- రెండు బిల్డింగుల కోసం ఎన్ఓసి ఇవ్వడానికి 8 లక్షల డిమాండ్
- విట్టాల్ రావుని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న ఏసీబీ డీఎస్పీ శ్రీధర్



**జయభేరి, సికింద్రాబాద్:**

సికింద్రాబాద్ జీహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు జరిపింది. ఒక భవనం నిర్మాణం అనుమతి కోసం అసిస్టెంట్ సిటీ ప్లానర్ విఠల్ రావు లంచం డిమాండ్ చేసాడు. 8 లక్షల రూపాయలు లంచం అడిగాడు. ఇప్పటికే నాలుగు లక్షలు ఫిర్యాదుదారుడు వెంకట్రావు ఇచ్చాడు. మిగతా లంచం ఇవ్వకపోయేసరికి అనుమతిని రద్దు చేసాడు. దాంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. శుక్రవారం నాడు ఏసీబీ అధికారులు సోదాలు జరిపారు. అసిస్టెంట్ సిటీ ప్లానర్ విఠల్ రావు అదుపులో తీసుకున్నారు. విఠల్ రావు భారీగా అక్రమ ఆస్తులు కూడబెట్టినట్టు గుర్తించారు. మేడిపల్లిలోని ఆయన నివాసంలో, నాచారంలోని ప్రైవేట్ కార్యాలయంలో నగదు తీసుకున్నట్లు గుర్తించారు. విఠల్ రావు నివాసం, కార్యాలయంలో సోదాలు చేస్తున్నారు.

05

ప్రభాత
జయభేరి
సినిమా
24-05-2025
శనివారం

jayabheridaily.com



## కన్నప్ప టీంకి క్షమాపణలు చెప్పిన మనోజ్..

### నాన్న కాళ్లు పట్టుకోవాలని ఉందంటూ కామెంట్

మంచు మోహన్ బాబు వారసుడిగా తెలుగు ప్రేక్షకులకి పరిచయం అయిన మంచు మనోజ్ మరి కొద్ది రోజులలో భైరవం అనే సినిమాతో ప్రేక్షకులని పలకరించనున్నాడు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా మనోజ్ పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటూ తమ ఇంట్లో జరుగుతున్న గొడవలపై ఆసక్తికర కామెంట్స్ చేస్తూ హాట్ టాపిక్‌గా మారుతున్నారు. ఇటీవల ఓ ఈవెంట్‌లో శివయ్య అని కన్నప్ప గురించి అన్నాను. తర్వాత అలా అనకుండా ఉండాల్సింది అని బాధపడ్డాను. ఎందుకంటే ఆ మూవీ కోసం చాలా మంది కష్టపడ్డారు. అందులో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ వంటి ప్రముఖులు నటించారు. నా కామెంట్ వలన వారి అభిమానులు బాధపడి ఉంటారు. వారి కష్టాన్ని వృధా చేయొద్దు అనుకున్నా. ఒక్కడి వలన అంతమంది కష్టాన్ని తక్కువ చేయొద్దు అని అనిపించింది. అందుకే క్షమాపణలు చెబుతున్నా అని మనోజ్ అన్నారు. ఇక తన తండ్రి మోహన్ బాబు కాళ్లు పట్టుకోవాలని ఉందని, తన కుమార్తెను ఆయన ఒడిలో పెట్టాలని ఉందని తెలియజేశారు. తొమ్మిదేళ్లుగా కుటుంబానికి దూరంగా ఉంటున్నాం. నా సతీమణి బొమ్మల కంపెనీ ప్రారంభించగా, దానికి నేను ఆర్ట్ వర్క్ చేయడంతో పాటు కథలు రాసాను. ఆత్మగౌరవంతో జీవిస్తున్నాం. మాకు ఊహించని విధంగా కష్టాలు ఎదురయ్యాయి. నిస్సహాయ స్థితిలో ఉన్నందువల్లే మీడియా ముందుకు రావలసి వచ్చింది. నా భార్య గర్భవతిగా ఉన్న సమయంలో అందరం కలిసాము. అయితే మా కుటుంబంలో ఒకరికి అది నచ్చలేదు. కళాశాలలోని కొన్ని సమస్యలు పెద్దల వరకు వెళ్లడం లేదని విద్యార్థులు లేఖలు రాసి నాకు ఇచ్చినప్పుడు దాని గురించి మాట్లాడితే నీకేం సంబంధం అనే మాట వచ్చింది. ఆ సమయంలో విద్యాసంస్థలో పనిచేసే వారందరితో తనపైనా, తన అర్ధాంగిపైనా కేసులు పెట్టించారని ఆరోపించారు. సంబంధం లేని విషయాల్లో తన అర్ధాంగిని లాగడంతో నా హృదయం ముక్కలైందని మనోజ్ అన్నారు.

నాది బాధతో వచ్చిన కోపమని అన్నారు. మా నాన్న కాళ్లు పట్టుకోవాలని నాకు ఉంది కాని చేయని తప్పును అంగీకరిస్తే, తన పిల్లలకు తానేమి నేర్పించినట్లు అవుతుంది. తన తండ్రి మోహన్ బాబు నేర్పించిన నీతి ఇదేనని, అందుకే తాము ముందుకు వెళ్లలేకపోతున్నామని మనోజ్ చెప్పుకొచ్చారు. తామంతా మళ్లీ కలిసి ఉండాలని రోజూ దేవుడిని ప్రార్థిస్తున్నాను, అలానే సమస్యలు సృష్టించిన వారు వారి తప్పును తెలుసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు మంచు మనోజ్.

## 100వ సినిమా టైటిల్ అదేనా?



ప్రస్తుతం నాగార్జున రెండు సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. అందులో ఒకటి శేఖర్ కమ్ముల 'కుబేర' కాగా, రెండోది రజనీకాంత్ 'కూలి'. ఈ రెండు సినిమాల్లోనూ ఆయన ప్రత్యేక పాత్రలే పోషిస్తుండటం విశేషం. దానికి కారణాలు లేకపోలేదు. ధనుష్ హీరోగా నటిస్తున్న 'కుబేర'లో ప్రత్యేక పాత్ర చేయడానికి కారణం శేఖర్ కమ్ముల. ఆయన టేకింగ్ అంటే నాగ్‌కి ప్రత్యేకమైన అభిమానం. అలాగే పాత్రలోని కొత్తదనం నచ్చడంతో 'కుబేర'ని నాగ్ ఓకే చేశారు. ఇందులో ఆయన మిలియనీర్‌గా కనిపించబోతున్నారు. ఓ బెగ్గర్‌కీ, ఓ కోటీశ్వరుడికీ మధ్య జరిగే పోరాటంగా ఈ సినిమా ఉండబోతున్నదని కోలీవుడ్ టాక్. జూన్ 20న 'కుబేర' విడుదల కానుంది. ఇక నాగ్ నటిస్తున్న 'కూలీ' సినిమా విషయానికొస్తే.. ఈ సినిమాను కేవలం రజనీకాంత్‌పై ఉన్న అభిమానంతో చేస్తున్నారు నాగ్. అయితే.. 'కూలీ'లో నాగ్ పాత్ర అత్యంత శక్తివంతంగా ఉంటుందని తెలుస్తున్నది. ఆగస్ట్ 14న 'కూలీ'ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలావుంటే.. ఈ రెండు సినిమాల తర్వాత నాగ్ తన 100వ చిత్రాన్ని పట్టాలెక్కిస్తారని సమాచారం. ఈ సినిమాకు పా.కార్తీక్ దర్శకత్వం వహిస్తారట. మరో విషయం ఏంటంటే.. ఈ సినిమాకి 'కింగ్ 100' అనే టైటిల్‌ని కూడా ఖరారు చేశారని తెలుస్తున్నది. అక్కినేని అభిమానులకు ఇది నిజంగా గుడ్‌న్యూసే.

## చెత్త సినిమా కోసం..

అవకాశాల రావడమే కష్టంగా మారిన సమయంలో హీరోయిన్ కీర్తి సురేష్ క్రేజీ ఆఫర్ ను మిస్ చేసుకుంది. ఓ డిజాస్టర్ సినిమా కోసం ఏకంగా రూ. 700కోట్ల సినిమాను వదులుకుంది. కీర్తి ఇటీవలే పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.. అయితే రీసెంట్ గా బాలీవుడ్ లోనూ సినిమా చేసింది కీర్తి. బేబీ జాన్ అనే సినిమాతో అక్కడ పరిచయం అయ్యింది. బాలీవుడ్ లో ఇటీవల ఛావా సినిమా విడుదలై సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. విక్కీ కౌశల్ హీరోగా నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. దేహవ్యాప్తంగా ఛావా సినిమా రూ. 700కోట్లకు పైగా వసూల్ చేసింది. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా చేసింది. అయితే ముందుగా హీరోయిన్ పాత్ర కోసం కీర్తిసురేష్ ను సంప్రదించారట మేకర్స్. అయితే ఆ సమయంలో బేబీ జాన్ సినిమాతో బిజీగా ఉండటంతో ఆమె నో చెప్పిందని తెలుస్తుంది.అయితే ఇప్పుడీ న్యూస్ బయటికి వచ్చి... అందర్నీ షాకయ్యేలా చేస్తోంది.



## మరో బాలీవుడ్ నటికి కరోనా పాజిటివ్..

దక్షిణాసియాలో కొవిడ్19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పలువురు బాలీవుడ్ ప్రముఖులు కరోనా బారిన పడుతున్నారు. మొన్నటికి మొన్న శిల్పా శిరోద్కర్ కు కొవిడ్ పాజిటివ్‌గా తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో బాలీవుడ్ నటి కరోనా బారిన పడ్డారు. హీరోయిన్ నికిత దత్తాకు కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. అ విషయాన్ని నటి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. తనతోపాటు తన తల్లికి కూడా కొవిడ్ సోకినట్లు తెలిపారు. ప్రస్తుతం ఇంట్లోనే క్వారంటైన్‌లో ఉంటూ చికిత్స తీసుకుంటున్నట్లు చెప్పారు. అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా మళ్లీ కరోనా మహమ్మారి విజృంభిస్తున్నది. ఆసియావ్యాప్తంగా కేసులు నమోదవుతున్నాయి. హాంకాంగ్, సింగపూర్, చైనా, థాయిలాండ్‌లో కేసులు విపరీతంగా పెరుగుతున్నాయి. భారత్‌లోనూ 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు ఇటీవలే వెల్లడించిన విషయం తెలిసిందే. కాగా, నాలుగు రోజుల క్రితం శిల్పా శిరోద్కర్ కరోనా బారిన పడిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. తనకు కొవిడ్ పాజిటివ్ వచ్చిందని.. అందరూ జాగ్రత్తగా ఉండాలని.. ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలంటూ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో సూచించారు.



## నా చీరకట్టు మీద వీణమెట్టువైతవా..



బెల్లంకొండ సాయిశ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ కథానాయకులుగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మాత. ఈ నెల 30న సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటికే ఈ సినిమాలోని రెండు పాటలను మేకర్స్ విడుదల చేశారు. శుక్రవారం మూడో పాటను కూడా విడుదల చేశారు. 'సై సై సై సై సై.. నా చీరకట్టు మీద వీణమెట్టువైతవా..' అంటూ సాగే ఈ పాటను కాసర్ల శ్యామ్ రాయగా, శ్రీచరణ్ పాకాల స్వరపరిచారు.

ధనుంజయ్ సీపాన, సౌజన్య భాగవతుల కలిసి ఆలపించారు. బెల్లంకొండ సాయిశ్రీనివాస్, అదితి శంకర్‌లపై సాగిన డ్యూయెట్ సాంగ్ ఇది. డాన్స్ మూమెంట్స్ కొత్తగా అనిపిస్తాయి. పల్లెటూరి నేపథ్యంలో పాట సాగింది. ఆనంది, దివ్య పిళ్లై కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మాటలు: సత్యర్షి, తూమ్ వెంకట్, కెమెరా: హరి కె.వేదాంతం, సమర్పణ: డాక్టర్ జయంతిలాల్ గడ.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com